## 662

పII నమ్మవద్దు – నమ్మవద్దు ఈ మాయలోకం – నమ్మవద్దు
ఇది – ఆశజూపి మోసం జేయు – ఈ మాయలోకం గనుక IIనమ్మII

1. మిమ్మునుగన్న తల్లి యేది – మిమ్మునుగన్న తండ్రియేడి
నాతోడబుట్టిన తోడులు యేరి – వార్ని
కాటికి మోసిన కోటప్ప లేరి – గనుక IIనమ్మII

2. మీరు కట్టిన యిండ్లు ఏవి మీరు – కట్టిన కోటలు
ఏవి – కొట్టి తిన్న పొట్టలు ఉన్నవా?
మెట్టలు పల్లాలవ్వక మానునా – గనుక IIనమ్మII

3. మీరు త్రవ్విన బావులు ఏవి – మీరు త్రాగిన నదులు ఏవి
ఏరులు ఎండకుండునా? కారులు మరచెడకుండునా – గనుక IIనమ్మII

4. మీరు కట్టిన బట్టలు – ఏవి – చుట్టి త్రాగిన చుట్టలు ఏవి –
కట్టినబట్ట మట్టికెకదా? చుట్టిన చుట్ట అగ్గికి కదా – గనుక IIనమ్మII

5. మనం మట్టినుండి తీయబడితిమి – మట్టితో పుట్టబడితిమి – ఎట్టి
బ్రతుకు బ్రతికినగాని కట్టెకాటికి పదపదరన్నా – గనుక IIనమ్మII

6. యేసు ప్రభుని నమ్మండిప్పుడే – మోసపోకుడి ఈ ధరణిలో –
ప్రయాసపడి భారమును మోసెడి ఓ ప్రజలారా – గనుక IIనమ్మII

## 663

1. నరకమనునది – నిరంతముండునయో
ఆ ఘోరనరకము –నందు పాపులు బాధపడుదురయో
మరియు నగ్ని పురుగులందున –కొరుకు చుండును తరుగులేకను
ధరణికాదిది దరియుకాదు – మరణమెదకిన దొరకదందున IIనII

2. గప్పు గప్పున రగులుచుండునయ్యో – ఆ ఘోరనరకము
నిప్పులెగయుచు – పొంగుచుండునయ్యో మబ్బువలె పొగ
పైకిలేచును – అబ్బా! అబ్బాని యేడ్చుచుందురు బొబ్బలిడు
దురు అడ్డమొచ్చెడి – అబ్బలెవరు కానరందున IIనII



3. నోరులెత్తి కొట్టుకొందురయ్యో – ప్రభు యేసు క్రీస్తును
నమ్మనందుకు నొచ్చుకొందురయ్యో – పురుగు చావదు
అగ్ని ఆరదు కొరుకుచుందురు – పండ్లు పట పట తిరిగితిరిగి
చూచుచుందురు –పరుగులెత్తక యేడ్చు చుందురు IIనII

## 664

పII నాదు జీవమాయనే – నా సమస్తము
నా సర్వస్వము యేసుకే – నాదు జీవము
నాదు దైవము దివి దివ్య తేజము

1. కృంగినవేళ భంగపడినవేళ – అద్దరికి చేర్చెను
చుక్కానిలేని నావవలె నేనుండ అద్దరికి చేర్చెను
ఆత్మతో నింపెను ఆలోచన చేసెను IIనాదుII

2. సాతాను ఖైదీనై కుములుచున్న వేళ
విడిపించే శ్రీ యేసుడే – రక్తమంత కార్చి
ప్రాణాన్ని బలిచేసి – విమోచన దయచేసెను
సాతానుని అణగద్రొక్క అధికార బలమిచ్చెను IIనాదుII

3. కారుమేఘాలే క్రమ్మినవేళ – నీతిసూర్యుడు నడుపును
తుఫానులెన్నో చెలరేగి లేచిన –నడుపును నా జీవితనావ
త్వరలో దిగివచ్చును – తరలిపోదుము ప్రభునితో IIనాదుII

## 665

పII నా నిమిత్తమాయన – మహిని శ్రమలు పొందెను
ఘనధనముల రోసెను – అనుమతించె చావుకు

1. నా నిమిత్తమె (3) మరణ మాయెను
తన జీవమును నాకు – బలిగా ధారపోసెను IIనా నిమిII

2. గొఱ్ఱెపిల్ల రీతిగా – గొప్ప శాంతి జూపెను
ఉర్వినంత మోపినన్ –యోర్చె మౌనవృత్తిని IIనా నిమిII

3. అతడు దోషమెరుగుడు – అతడు కపటమెరుగడు
అయినను దేవుడు – అతని నలుగగొట్టెను IIనా నిమిII